విద్యుత్ భద్రతా సూచనలను పాటించండి

ప్రమాదాల నివారణపై అవగాహన - విద్యుత్ సమస్యలపై 1912కు కాల్ చేయండి

ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ జి. విజయలక్ష్మి

విశాలాంధ్ర-తిరుపతి: విద్యుత్ ప్రమాదాలను నివారించడానికే విద్యుత్ భద్రతా సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ జి. విజయలక్ష్మి కోరారు. ఏపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ భద్రత-ప్రమాదాల నివారణ అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టర్, చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణపై వినియోగదారులకు అవగాహనను పెంపొందించేందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహాల్లో విద్యుత్ వైరింగ్ కోసం నాణ్యమైన పరికరాలను వినియోగించాలని సూచించారు. అదేవిధంగా నిష్ణాతులైన ఎలక్ట్రీషియన్లతో వైరింగ్ పనులను చేయించు కోవాల న్నారు. విద్యుత్ పరికరాలు చిన్నపిల్లలకు దూరంగా వుండే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లయితే విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు అవకాశం వుంటుందన్నారు. అనంతరం ఏపిఎస్పిడిసిఎల్ పూర్వ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది స్తంభాలను ఏర్పాటు చేసే సందర్భాల్లో భద్రతా చర్యలను తు.చ. తప్పకుండా పాటించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయడం, విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలను తొలగించడం తదితర చర్యల ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. జంతువులను కట్టడి చేసేందుకు కొందరు విద్యుత్ వైర్లను లాగుతున్నారని, ఇటువంటి చర్యలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఏపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎన్. వి.ఎస్. సుబ్బరాజు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి, ఏపిసిపిడిసిఎల్ డైరెక్టర్ జయభారత్ రావులు మాట్లాడుతూ విద్యుత్ భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాని తెలిపారు. విద్యుత్ భద్రతా అంశంపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు వీలుగా క్షేత్ర స్థాయిలో తరచూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ లైన్లు వేలాడుతుండడం. లైన్లు తెగిపో వడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి అంశాలను వినియోగదారులు గుర్తించినట్లయితే వెంటనే విద్యుత్శాఖ టోల్ఫ్రీ నంబరు: 1912కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. తద్వారా విద్యుత్ సిబ్బంది అప్రమత్తమై ప్రమాదాలను నివారించేందుకు అవకాశం వుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్పిడీసీఎల్: చీఫ్ జనరల్ మేనేజర్లు డి.వి. చలపతి, కె. గురవయ్య,పి.అయూబ్ఖాన్, జనరల్మేనేజర్లుజానకిరామ్,రామచంద్రరావు,పద్మ,సూపరింటెండింగ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, ఉమాపతి, సురేంద్ర, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈదులగుంట చౌక దుకాణంపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలోని ఈదులగుంట ప్రభుత్వ చౌక దుకాణంపై విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దుకాణంపై పలు ఆరోపణలు రావడంతో స్పందించిన విజిలెన్స్ అధికారులు తొట్టంబేడు సచివాలయం -2 సమీపంలో ఉన్న దుకాణంలో విజిలెన్స్ సీఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు జరపగా సుమారు 3,140 కిలోల బియ్యం, 73 చక్కర ప్యాకెట్లు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. నిరుపేదలకు అందాల్సిన బియ్యం ఇలా పక్కదారి పడుతుండడంతో పలుమార్లు తహసీల్దారు కార్యాలయ అధికారులు హెచ్చరించారు. అయినా సంబంధిత డీలర్ లక్ష్మమ్మలో మార్పు రాకపోవడంతో విజిలెన్స్ అధికారులు లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ దుకాణంలో సుమారు 450 కార్డుదారులు ఉన్నట్లు తెలిసింది. ఈ చౌక దుకాణంలో అక్రమాలు వెలుగు చూడటంతో సీజ్ చేసినట్లు విజిలెన్సు అధికారులు తెలిపారు.

ఖైదీలకు వర్తించే చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైల్లో ఖైదీలకు వారికి వర్తించే చట్టాలపై న్యాయవాదులు అవగాహన కల్పించారు. హైకోర్టు, శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి అదేశాల మేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్నంలోని సబ్- జైల్లో ఖైదీలకు న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు అవగాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఖైదీల సంరక్షణ, న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని కోరారు. అనంతరం ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో తెలిస్తే తక్షణమే పరిష్కరించుటకు ప్రయత్నిస్తానని తెలిపారు. ముఖ్యంగా న్యాయవాదుల్ని పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్న వాళ్లకు ఉచిత న్యాయ సేవలు గౌరవ న్యాయస్థానం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వరరావు, అరుణ్, ప్రజ్ఞ శ్రీ , సబ్ జైల్ సూపరింటెండెంట్ సబ్ జైలు సిబ్బంది, కోర్ట్ సిబ్బంది, పార లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

అర్ధనారీశ్వర ఆలయంను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాలి

- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన అర్ధనారీశ్వర ఆలయంను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తికి ఈశాన్యంన వెలసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన అర్ధనారీశ్వర ఆలయం అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సూచన చేస్తూ గతంలో కంటే కూడా భక్తులకు కనీసం 200 నుంచి 300 మంది భక్తులు స్వామివారి అభిషేకాలు చూసే విధంగా మండపాలు ఏర్పాటు చేస్తూ, అదేవిధంగా భక్తులకు వచ్చేదానికి ప్రస్తుతం ఏర్పాటైన స్థలాన్ని కాకుండా మరింత స్థలాన్ని సేకరించే విధంగా మ్యాప్ నీ పరిశీలించారు. అదేవిధంగా ఈ ప్రదేశంలో దేవతమూర్తులు వృక్షాలు ను ఏర్పాటు చేసే విధంగా తగు సూచనలు ఇచ్చారు. సప్త గోశాలను ఏర్పాటు చేసే దానికి స్థలాన్ని కూడా పరిశీలించి తొందరలోనే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున అర్ధనారీశ్వర ఆలయంలో ఏర్పాటు చేయాలని పాలకమండలి చైర్మన్ ని ఆదేశించారు. అనంతరం అర్ధనారీశ్వర ఆలయంలో ఏర్పాటు అయిన నక్షత్రమానానికి నవగ్రహాలు చెట్లు పేర్లు తెలిసే విధంగా నక్షత్రానికి సంబంధించి వృక్షాలు సంబంధించి సూచిక బోర్డును ఇరిగేషన్ శాఖ ఈఈ మదన్ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ నవగ్రహాలు వృక్షాలు 27 నక్షత్రాలు సంబంధించిన వృక్షాలుకి పేర్లు తెలిసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈ మురళీధర్ రెడ్డి, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ శోభారాణి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, స్థపతి కుమార్, ఇరిగేషన్ శాఖ, అధికారులు పాలకమండలి సభ్యులు పసలు సుమతి, పట్టణ ప్రముఖులు పసల రమణయ్య, పసల కుమారస్వామి, పులి రామచంద్రయ్య, నరసింహులు, రమేష్, రవి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలకు ఇక్కట్లు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అసలే వేసవి. ఎండలు మండుతున్నాయి. ఉక్కపోతతో ఊపిరి సలప డం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తే ఎలా ఉంటుందో చెప్పన వసరం లేదు. శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ డివిజను పరిధిలో ఇదే జరుగుతోంది. ఈ కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. గతంలో కూడా ఇలాగే అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తుండటంతో అప్పటి రాష్ట్ర మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి... పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికి 24గంటలూ విద్యుత్ సరఫరా ఉండేవిధంగా ఉత్తర్వులు తెప్పించారు. ఆయన కృషి ఫలితంగా శ్రీకాళహస్తిలో అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా పోయాయి. అయితే ఇటీవల కాలంలో విద్యుత్ శాఖ అధికారులు ఆ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఎపుడు పడితే అపుడు విద్యుత్ సరఫరా ఆపేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ విద్యుత్ కోతలు బాగా పెరిగి పోయాయి. ముఖ్యంగా దక్షిణ కైలాస నగర్, శాంతి నగర్, రాజీవ్ నగర్, కైలాసగిరికాలనీ, బాస్కరపేట, బహదూర్ పేట, ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట, జయరామరావువీధి, ముత్యాల మ్మగుడివీధి, వీఎంపల్లె, ఎంఎంవాడ తదితర ప్రాంతాల్లో ఈ విద్యుత్ కోతలు అధికంగా ఉంటు న్నాయి. రాత్రి వేళలో నిత్యం మూడు, నాలుగు పర్యాయాలు విద్యుత్ సరఫరా ఆపేస్తుండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు. విద్యుత్ ఎపుడు కోత విధిస్తారో... ఎపుడు సరఫరా ఇస్తారో తెలియని పరిస్థితి. ఈ కారణంగా విద్యుత్ వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి శ్రీకాళహస్తిలో అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైఎస్ఆర్. ఇ.బి.సి. నేస్తం రూ.27.34 కోట్లు లబ్ది : డిఆర్ఓ

విశాలాంధ్ర-తిరుపతి: మహిళా సాధికారత కోసం చిన్న చిన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో వైఎస్ఆర్ ఇబిసి నేస్తం రెండవ విడతగా జిల్లాలో 18,229 మందికి రూ.27.34 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం గౌ.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా, మార్కాపురం నుండి వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించగా , స్థానిక కలెక్టరేట్ నుండి డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు , లబ్ధిదారులు పాల్గొన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద మహిళలకు 45 - 60 సం. మధ్య వయసు కలిగి ఉండి ఆర్థికంగా వెనుకబడినటువంటి ఉన్నతమైన వర్గాలు అయి కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ వంటి సామాజిక వర్గాల్లో పేద మహిళలైన వారికి 15 వేల నగదుని వారి ఖాతాలో జమ చేసే కార్యక్రమం బాగంగా తిరుపతి జిల్లాలో రెండవ విడత 18,224 మందికి 27 కోట్ల 35 లక్షలు జమ చేయడం జరిగింది. ఈ మూడు సంవత్సరాలు గత సంవత్సరం ఇచ్చిన 15 వేలు ఈ సంవత్సరం ఇచ్చిన 15 వేలు రాబోయే సంవత్సరం లో ఇచ్చే 15 వేలు మొత్తం కలిపి 45 వేలు తో మహిళలు సామాజికంగా ఉన్నత వర్గాలలో ఉన్నప్పటికీ కుడా వీరిలో ఆర్థికంగా వెనుక బడి ఉన్నారన్న ఉద్దేశ్యంతో గౌ.ముఖ్యమంత్రి గారు పథకాన్ని అమలు చేసారని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకొని ఉపాధి మార్గాలు ఎంచుకోవడం ద్వారా కుటుంబంలో పురుషులకు మహిళలు కూడా చేదోడు వాదోడుగా ఉంటూ పేదరికం నుండి బయటపడాలని అన్నారు. వై.ఎస్.ఆర్. ఇ.బి.సి నేస్తం మూడు విడతల్లో రూ.15 వేల వంతున రూ.45 వేలు ఆర్థిక సహాయం అందించడంలో భాగంగా రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటూ మిగిలిన ఓసీ సామాజికవర్గానికి చెందిన నిరుపేద మహిళలు 45 ఏళ్ల నుంచి 60ఏళ్లు వరకు వయస్సు కలిగిన వారికి రూ.15 వేలు వంతున రెండవ విడతగా జిల్లాలో 18,229 మందికి రూ.27.34 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యింది. రెండవ విడత వివరాలు:నియోజకవర్గాల వారిగా చంద్రగిరి లబ్ధిదారులు 5565, జమ కానున్న రూ.8.35 కోట్లు, గూడూరు లబ్ధిదారులు -1800, జమ రూ.2.70 కోట్లు, నగిరి (పుత్తూరు, వడమాలపేట) లబ్ధిదారులు -2311, జమ రూ.3.47 కోట్లు, సూళ్ళురుపేట - లబ్ధిదారులు 1864, జమ రూ.2.80 కోట్లు, సత్యవేడు లబ్ధిదారులు 1769, జమ రూ.2.65 కోట్లు, శ్రీకాళహస్తి లబ్ధిదారులు 2405, జమ రూ.3.61 కోట్లు, తిరుపతి లబ్ధిదారులు-1894, జమ రూ.2.84 కోట్లు, వెంకటగిరి(పార్ట్) లబ్ధిదారులు -621, జమ రూ.0.93 కోట్లు జిల్లాలోని లబ్ధిదారులకు రూ.27.34 కోట్లు మెగా చెక్కును అందించారు. సమావేశ అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇ డి బిసి కార్పోరేషన్ బాబు రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, అధికారులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

విశ్వం పాలిటెక్నిక్,సైనిక్,నవోదయ పోటీ పరీక్షలు సమాచార పత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్

విశాలాంధ్ర-తిరుపతి: విజయవాడలోని విద్యాశాఖ కార్యాలయం నందు తిరుపతి విశ్వం సైనిక్,నవోదయ, పాలిటెక్నిక్, ఏ.పీ.ఆర్.జే.సి ఎంట్రన్స్ టెస్ట్ సమాచార పత్రికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ ఆఫ్ ఎగ్జామ్స్(ఎస్.ఎస్.సి. బోర్డ్) డైరెక్టర్ డీ.దేవానంద రెడ్డి మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి అభినందించారు. విశ్వం విద్యాసంస్థల్లో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలైన సైనిక్,మిలిటరీ స్కూల్, నవోదయ,పాలిటెక్నిక్ మరియు ఏ.పీ.ఆర్.జే.సి. పోటీ పరీక్షలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు సాధిస్తూ నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ ఎందరో విద్యార్థుల వారి తల్లిదండ్రులకు మన్ననలు పొందుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు. విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో 118/120 మార్కులతో తమ విద్యార్థిని సి.మహతి రెడ్డి ప్రథమ ర్యాంకు సాధించింది అని,ఏ.పీ.ఆర్.జే.సి ఫలితాల్లో సి.వర్ణిక రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు, సైనిక్ ఫలితాల్లో వివిధ విభగాల్లో రాష్ట్ర స్థాయిలో 4 ప్రథమ ర్యాంకులతో విశ్వం విద్యార్థులు విజయభేరీ మోగించారని తెలిపారు,గత 33 సంవత్సరాల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పుస్మా రాష్ట్ర నాయకులు బీ.రవీంద్రనాథ్ రెడ్డి,నరసింహ రెడ్డి, ఓ.వెంకటరమణ రెడ్డి,రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని సమాచార పత్రికను ఆవిష్కరించారు.

"జగనన్నే మా భవిష్యత్తు"

ప్రజల సమ్మతితో ప్రతి ఇంటికి స్టిక్కర్లు'అందజేత



విశాలాంధ్ర-తిరుపతి: మా నమ్మకం నువ్వే జగన్ అనేది ప్రజల నినాదమని నగర మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.వైసిపి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మెహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. అందుకే జగనన్నే మా భవిష్యత్ అని జనం అంటున్నారని తెలియజేశారు.తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్ లో బుధవారం సాయంత్రం కాపు వీధి, చిన్న కాపు వీధి మొదలుగా ప్రాంతాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాలు మీకు అందుతుంది, లేదా అడిగి తెలుసుకుంటున్నామని, ప్రతి కుటుంబం లబ్ధి పొందుతున్నామని 2024 లో కూడా జగనన్నే ముఖ్యమంత్రిని చేస్తామని ప్రతి ఒక్కరూ తెలియజేస్తున్నారని, వైయస్ జగన్ అన్నని ముఖ్యమంత్రి చేసి ఆయన రుణం తీర్చుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు గోపాల్ రెడ్డి, భరణి యాదవ్, తులసి యాదవ్, ఈతమాకుల సురేష్, రమేష్,మధు,వెంకట ముని, గీతా యాదవ్, హేమలత, కార్యకర్తలు, వార్డు కన్వీనర్లు, గృహ సారుదులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసి ప్రజల మద్దతు కోరుతున్నాం

- జడ్పీటీసీ మన్నెం శ్రీనివాసులు

విశాలాంధ్ర - చిల్లకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు ఇచ్చినహామీలు చిత్తశుద్ధితో అమలు చేయడంతో, ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చి పలకరించి 2024 ఎన్నికల లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి మద్దతు పలికి తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ధైర్యంగా అడగగలుగుతున్నామని జడ్పీటీసీ మన్నెం శీనయ్య బుధవారం బల్లవోలు గ్రామంలో జరిగిన జగన్ మా నమ్మకం, జగన్ తోనే మా భవిష్యత్తు కార్యక్రమంలో సగర్వంగా ప్రకటించారు. గడప గడపకు నాయకులు చిన్నబ్బాయి చంద్రారెడ్డి తదితరులు తో పాదయాత్ర చేసారు. సచివాలయాల కన్వీనర్ వెదనపర్తి మనోజ్ రెడ్డి, దువ్వూరు చెంచు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

మద్యం'పై మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష ఆగ్రహం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మద్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చక్రాల ఉష ఆధ్వర్యంలో తెలుగు మహిళలు బుధవారం తిరుపతి నగరంలోని టౌన్ క్లబ్ సమీపంలో గల ఓ మద్యం దుకాణం వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ విచ్చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ చక్రాల ఉష మాట్లాడుతూ... జగన్ తన పాదయాత్ర సందర్భంగా వైసీపీ అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తామని హామీ ఇచ్చారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయి నాలుగేళ్లు అవుతున్నప్పటికీ ఇంతవరకు మద్యంపై నిషేధం విధించలేదన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా తన కంపెనీలకు చెందిన మద్యం విక్రయిస్తూ జగన్ సొమ్ము చేసుకుంటున్నారని చక్రాల ఉష ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వ దుకాణాల ద్వారా విక్రయిస్తున్న మద్యం దాదాపు 90శాతం నాసిరకానికి చెందిందని ఆమె ఆరోపించారు. చాలా ప్రభుత్వ దుకాణాల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని చక్రాల ఉష చెప్పారు. కల్తీ, నాసిరకం మద్యం విక్రయాల వలన పేదల ఆరోగ్యం నాశనం అవుతోందన్నారు. ఈ కల్తీ, నాసిరకం మద్యం కారణంగా మద్యానికి బానిస అయిన వారు అర్ధంతరంగా తనువులు చాలిస్తున్నారని చక్రాల ఉష ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మృత్యువాత పడుతున్న వారిలో అత్యధికులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ తన సంపాదన కోసం ప్రజల ప్రాణాలు బలిగొంటున్నారని ఆమె ఆరోపించారు. మద్యం కారణంగా కుటుంబ వ్యవస్థ కుప్ప కూలుతోం దని చక్రాల ఉష ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ, నాసిరకం మద్యం విక్రయించకూడదని... పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించాలని మహిళలు నిత్యం పోరుబాట పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోక పోతే తెలుగు మహిళలే చర్యలకు ఉపక్రమిస్తారని ఆమె హెచ్చరించారు. సామాన్య ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ రమణ, విజయలక్ష్మి, సరోజమ్మ, నాగభూషణమ్మ, వరలక్ష్మి, నాగమణి మంజుల, కేఎస్ లత, భాగ్యమ్మ, ఎస్. మల్లిక, జి. మల్లిక, హేమ, రేఖ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

28 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరు అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి: అన్నమయ్య జిల్లా వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో 28 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ(ఏఆర్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్ లోని ఆర్ఎస్ఐ కే.సురేష్ బాబు బృందం అన్నమయ్య జిల్లా సానిపాయ బేస్ క్యాంపు నుంచి బయలుదేరి, గడికోట చేరుకుంది. అక్కడ నుంచి వీరబల్లి వైపు కూంబింగ్ చేపట్టగా, వీరబల్లి ఫారెస్టు బీటు పరిధిలో జరికోన ప్రాంతంలో కొంతమంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారాని హెచ్చరించి చుట్టుముట్టే లోపు వారు దుంగలను పడేసి పారిపోయారు. టాస్క్ ఫోర్సు సిబ్బందిని వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా, ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. అతను తమిళనాడులోని తిరుపత్తూరు జిల్లాకు చెందిన శంకర్ వెంకటేశన్ (36)గా గుర్తించారు. అతన్ని విచారించగా, తనను అదే ప్రాంతానికి చెందిన గణపతి తీసుకుని వచ్చాడని, తనతో పాటు 14మంది వచ్చినట్లు తెలిపాడు. తిరుపత్తూరు నుంచి చిత్తూరు మీదుగా రాయచోటి చేరుకుని 15రోజుల క్రితం అడవిలోకి వెళ్లినట్లు తెలిపాడు. అతనిని అరెస్టు చేసి పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. ఆ ప్రాంతంలో లభించిన 28ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన సీఐ బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

టీటీడీ కళాశాలలు స్వయంప్రతిపత్తి దిశగా అడుగులు వేయడం

అభినందనీయం

- ఎస్వీయు ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : టీటీడీ డిగ్రీ కళాశాలలు న్యాక్ ఎ ప్లస్ గ్రేడ్ సాధించి, స్వయంప్రతిపత్తి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని ఎస్వీయు ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి చెప్పారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ప్రిన్సిపల్ డా.మహదేవమ్మ అధ్యక్షతన బుధవారం సాయంత్రం " జర్నీ టువార్డ్స్ అటానమస్ - ఎ రోడ్ మ్యాప్" అనే అంశంపై వర్క్ షాప్ జరిగింది. టీటీడీ జేఈవో సదా భార్గవి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన టీటీడీ విద్యాశాఖ అధికారి డా. ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో 33 విద్యాసంస్థలు నడుస్తున్నాయన్నారు. తిరుపతిలోని డిగ్రీ కళాశాలలు న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించి చరిత్ర సృష్టించాయని చెప్పారు. ఈ మూడు కళాశాలల ప్రిన్సిపాళ్లను, అధ్యాపకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ గ్రేడ్ సాధించేందుకు సహాయ సహకారాలు అందించిన జేఈవో సదా భార్గవికి కృతజ్ఞతలు తెలిపారు.టీటీడీ డిగ్రీ కళాశాలల అటానమి కమిటీ గౌరవ సలహాదారు డా.ఎల్ఆర్ మోహన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వి ఆర్ట్స్ కళాశాల, ఎస్జీఎస్ ఆర్ట్స్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలు మరో మెట్టు ఎక్కేందుకు స్వయం ప్రతిపత్తి కోసం ప్రయత్నించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఇందుకోసం అవలంబించాల్సిన మార్గదర్శకాలను తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం తగిన కోర్సులను ప్రవేశ పెట్టుకోవచ్చని చెప్పారు.కర్నూలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ కీలక ఉపన్యాసం చేశారు. కళాశాలలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడం వల్ల స్వయం ఉపాధికి అవసరమైన కోర్సులు రూపొందించుకోవచ్చన్నారు. ఎన్.సి.సితోపాటు విద్యార్థుల ఆసక్తిని బట్టి తగిన అంశాలను సిలబస్ లో పొందుపరచుకోవచ్చని తెలియజేశారు.చిత్తూరు పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, అటానమస్ కో-ఆర్డినేటర్ డా పి.సుజన మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి గల కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు, డిప్లొమా కోర్సులు ప్రవేశ పెట్టుకోవచ్చన్నారు. విద్యార్థులు ఎక్కువ మంది చేరే అవకాశం ఉంటుందని, పరిశోధనలకు పెద్దపీట వేయవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.అప్పారావు, ఎస్వి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. నారాయణమ్మ, ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.వేణుగోపాల్ రెడ్డి, వర్క్ షాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా. ఉమారాణి, కమిటీ మెంబర్ డా. భువనేశ్వరి దేవి, వార్డెన్ డా. విద్యుల్లత ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

పేషంట్స్లో భగవంతుడిని చూడండి

- టిటిడి జెఈఓ సదా భార్గవి

టిటిడి స్విమ్స్ కార్పొరేషన్ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల జారీ

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో పనిచేస్తున్న "శ్రీ లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులకు" బుధవారం ఉదయం 11.00నిలకు టిటిడి అడ్మినిస్ట్రేషన్ భవనంలో గుర్తింపు కార్డులను దాదాపు 30 మందికి జెఈవో సదా భార్గవి చేతుల మీదుగా మంజూరు చేసినట్లు స్విమ్స్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియచేశారు.టిటిడి ఆధ్వర్యంలోని శ్రీలక్ష్మిశ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్లో చేరిన స్విమ్స్ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల జారీని ఈ రోజు జెఈఓ సదా భార్గవి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ సిఈఓ శేష శైలేంద్ర, స్విమ్స్ జనరల్ మేనేజర్ ప్రసన్నలక్ష్మిగ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జెఈవో సదా భార్గవిగారు ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ.టిటిడిలోని స్విమ్స్లో పనిచేస్తున్న లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టిటిడి 60 ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్జిత సెలవులు, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే రూ. 5 లక్షల భీమా, సుపథం మార్గం ద్వారా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించామని, రూ. 200 చొప్పున నెలకు 10 లడ్డులు సబ్సిడీపై పొందే అవకాశం ఇచ్చామని మరియు 17 రకాల ప్రయోజనాలు వర్తింపచేశామని తెలియజేశారు. ఐడి కార్డులు జారీ చేసింనందుకు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి కి, 8.ఓ, ధర్మరెడ్డి జెఈఓ సదా భార్గవి కి, టిటిడి అధికారులకు, స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ కి ఈ సందర్భంగా "శ్రీ లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులు, ఎ.డి.(పిఆర్) రాజశేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస సేతు పనుల పురోగతిపై ఈవో సమీక్ష

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాస సేతు ప్రాజెక్టు పనుల పురోగతిపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి బుధవారం టీటీడీ పరిపాలన భవనంలోని తమ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మే 31 నాటికి ప్రాజెక్టు మొత్తం పనులు పూర్తి చేసి జూన్ 15వ తేదీ నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు. రోడ్ల మధ్యలో మీడియన్స్ అభివృద్ధి కోసం అవసరమైన స్థలాన్ని వెంటనే కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద గ్రిడ్డర్స్ పనులను త్వరగా చేపట్టాలని కోరారు. ప్రస్తుతం పూర్తయిన 92 శాతం పనుల పురోగతిని వచ్చే బోర్డు సమావేశంలో తెలిపేందుకు వీలుగా సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు.ఈ సమీక్షలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎఫ్ఏసిఏఓ బాలాజీ, కార్పొరేషన్ ఎస్ఇ మోహన్, ఈఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర -తిరుపతి: భువనేశ్వర్కు చెందిన శివం కాండెవ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ సంస్థ తరఫున ప్రతినిధి వై.రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటి, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

రీ సర్వే కార్యక్రమంను వేగవంతం చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు:రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రాధాన్యతా కార్యక్రమాలలో రీ సర్వే కార్యక్రమం ఒకటని, ఈ కార్య క్రమం ను వేగవంతం గా నిర్దిష్ట కాల పరి మితి లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ లోని సమా వేశపు మందిరం లో రీసర్వే కిసంబంధించి ఆర్ డి ఓ లు, సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమం పూర్తి అయిన 134 గ్రామాలకుసంబంధించి సర్వేరాళ్లు నాటే కార్యక్రమం వేగ వంతంగా పూర్తి చేయాలనన్నారు. అదేవిధంగా డ్రోన్ సర్వే పూర్తి అయి ఓ ఆర్ ఐ షీట్లు వచ్చిన గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ కార్యక్రమం నునిర్దిష్టకాలపరిమితిలోపూర్తిచేయాలన్నారు.ఈ సందర్భం గా జిల్లా లోని 823 గ్రామాల కు గాను 766 గ్రామా లలో డ్రోన్ సర్వే పూర్తి అయిందనిఅధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.రీసర్వే కార్యక్రమం లో సమస్యలను వెంటనే గుర్తించి సకాలంలో పరిష్క రించాలని భూ యజ మానులకుఎటువంటి సమస్యలు లేకుండా భూ హక్కు పత్రాలను అందజేసే విధంగా చర్యలు తీసు కోవాలని అదే విధంగాఆయాగ్రామాలకు సంబంధించి సర్వే రాళ్లు వచ్చిన వాటిని వెంటనే నాటించే కార్యక్రమం చేపట్టి పూర్తి చేయా లనన్నారు. రీ సర్వే కార్యక్రమంలో ఎక్కువగా కుప్పం, పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాలలో రీ సర్వే పూర్తి అయిందని రాళ్లు నాటే కార్య క్రమం చేపట్టడం జరుగుతోందని రోజుకు జిల్లావ్యాప్తం గా ఉన్న 42 రోవర్ల ద్వారా 1500 సర్వే రాళ్లు నాటడం జరుగుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ లు రేణుకా,సుజన, శివయ్య , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి లతో పాటు ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ కనక ప్రసాద్,డిఐలు, ఇతరసర్వేఅధికారులు పాల్గొన్నారు.

పుంగనూరు అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా

ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర పుంగనూరు:- పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయడానికి తాను రాజకీయాల్లోకి రావడం జరిగిం దని రాష్ట్ర యువ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పుంగనూరు మండలం లోని కంగానెల్లూరు, మంగళం గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకోన్నారు గ్రామంలో ఉన్న మారెమ్మ అమ్మవారినీ దర్శించుకోని అక్కడికి చేరిన ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాల కొరకు తనవంతుగా రూ.1 లక్ష విరాళం అందజేస్తానని తెలిపారు. తాను పుంగనూరులోనే ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎవరు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలుసుకొని మీ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. పుంగనూరు అభివృద్దే ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చానని, జరిగే ఎన్నికల్లో ప్రజలు తనకు అండగా నిలబడితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాను అని తెలియజేశారు. ప్రజలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ఏదైనా ఇబ్బంది, ఉంటే నేరుగా తనను సమస్య పరిష్కారానికి మీ కుటుంబంలో సభ్యుని కలిసిన విధంగా కలవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనంద్ , ఆర్ సి వై టీం ప్రతినిధులు సాంబమూర్తి, నగేష్, కిరణ్, ధనుంజయ,శివ, హరి, రమేష్, నరసింహులు, శ్రీనివాసులు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర - పాలసముద్రం మండలంలోని తిరుమల రాజుపురం సచివాలయాన్ని బుధవారం నాడు ఎంపీడీవో శ్రీనివాసన్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క సిబ్బంది బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు తర్వాత రికార్డుల తనిఖీ చేశారు తరువాత ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజులు తప్పనిసరిగా పని కల్పించాలని ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని వేసవికాలం కాబట్టి పని దగ్గర నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అదేవిధంగా కొత్త పనులు గుర్తించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో బాల ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర - వి. కోట : స్థానిక ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ పుట్టిన రోజు సందర్భంగా సొంత మండలమైన వి. కోటలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్థానిక వైఎస్సార్ సర్కిల్ చేరుకున్న ఎమ్మెల్యే స్థానిక ఎంపీపి యువరాజ్, వైస్ ఎంపిపిలు డా, తమీం ఖాన్, లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్ లు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడనుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంట రాగ బజారు వీధి వెంబడి బాణసంచా కాల్చుతూ ర్యాలీ గా అంబేద్కర్ సర్కిల్ చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే ను ఎంపీపి యువరాజ్ ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ గజమాలను క్రేన్ సాయంతో వేసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇదే రోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న మండల వైస్ ఎంపీపీ తమీం ఖాన్ ను సైతం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ గౌరవ సలహాదారు ఎస్. ఎ. గౌస్, సింగిల్ విండో చైర్మన్లు దవనం భక్తవత్సలం, గోపిరెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, దామోదర్, సుభాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు వేసవి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- కార్వేటినగరం: వేసవికాలంలో పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పుత్తూరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ గోవిందయ్య అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పాడిరైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పాడి ఆవులను ఉదయం 11 నుంచి 4 గంటల వరకు బయట వదల కూడదని సూచించారు. ఎండ వల్ల పాడి ఆవులకు వడదెబ్బతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గే ' అవకాశం ఉందన్నారు. అనంతరం నగరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకు డాక్టర్ వాసు మాట్లాడుతూ ఎండకాలంలో తొలకరి వర్షాలకు ఆవులు ఎదకు వచ్చే అవకాశాలు ఎక్కువ "ఉన్నాయని, పాడి రైతులు గుర్తించి సకాలంలో కృత్రిమ గర్భధరణ చేయించుకోవాలన్నారు. పాడి పశువులకు తరచు వ్యాపించే పదుగు వాపు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, పశువైద్యాధాధికారులు సలహాలు, సూచనలు పాటించాలని, పొదుగు వాపుపై రైతులకు ఉన్న అపోహలను వీడి వైద్యం చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రిష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ హేమకుమార్, వీఎలొ శశిధర్రెడ్డి, వీఎ రమేష్, ఏహెచ్ఎలు, రైతులు పలువురు పాల్గొన్నారు.

జోరుగా జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం

విశాలాంధ్ర- పుంగనూరు:-మున్సిపల్ పరిధిలోని 9టీ 29 వార్డులలో మున్సిపల్ చైర్మన్ హాలీం భాష మాజీ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం కార్యక్రమం బుధవారం రోజున జోరుగా నిర్వహించడం జరిగింది. వారు ప్రతి ఇంటికి వెళ్లి వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ప్రజలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆ పథకాల వలన ఇంటింటికి చేకూరిన లబ్ధి గురించి వివరించడం జరిగింది ప్రజా మద్దతుతో వారి ఇండ్లకు జగనన్న భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాజీ చైర్మన్ మాట్లాడుతూ సచివాలయ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన అందిస్తున్న మా ప్రభుత్వం పట్ల ప్రజలంతా ఎంతో అభిమానం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాజిదా భారీ గేట్ నాయకులు మన్సూర్ భాష ఇర్ఫాన్ జావిద్ అప్సర్ ప్రతిభా భారతి తదితర గృహ సారుదులు సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

జిల్లాలో ఇబిసి నేస్తం కింద లబ్దిదారులకు రూ.35.50 కోట్లు లబ్ధి :కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: ఉన్నత స్థాయి సామాజిక వర్గములో ఆర్థికంగా వెనుకబడిన 45 నుండి 60 సం. మధ్య వయసు గల మహిళలకు లబ్ది చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం కింద ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.బుదవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం రెండవ విడత లబ్ధిని కంప్యూటర్ లో బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేయగా వర్చువల్ విధానం లో రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాన్ని వర్చువల్ విధానం లో వీక్షించేందుకు జిల్లా కలెక్టర్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి, నగర మేయర్ అముద, జెడ్పి వైస్ చైర్మన్ రమ్య, ఈడి బిసి కార్పొరేషన్ సుబ్రహ్మణ్యం, జెడ్ పి సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, తవణంపల్లి జెడ్పి టి సి మరియు స్త్రీ శిశు సంక్షేమ స్థాయి సంఘ చైర్మన్ భారతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాల, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రవర్ణాలలోని పేదలకు ఆర్థిక సాయం అందజేసేందుకు వై ఎస్ ఆర్ ఇ బి సి నేస్తం పథకం ను అమలు చేయడం జరుగుతున్నదని, కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతున్నదని, అర్హత కలిగి ఉండి లబ్ధి పొందని వారు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో రెండో విడత వై ఎస్ ఆర్ ఇబిసి నేస్తం కింద 2022-23 సంవత్సరంలో 23,668 మంది లబ్దిదారులకు రూ.35.50 కోట్లు లబ్ధి చేకూరడం జరుగుతున్నదని తెలిపారు. చిత్తూరు ఎం ఎల్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడం జరుగుతున్నదని తెలిపారు. రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గానికి చెందిన అర్హులైన వారికి వై.యస్.ఆర్ ఇబిసి నేస్తం ద్వారా పేద అక్క చెల్లెమ్మలకు ఏటా రూ.15,000 చొప్పున మొత్తం రూ.45,000 లు ఆర్థిక సహాయం అందించి రెండవ విడత లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని నేడు ప్రకాశం జిల్లా నుండి ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక లబ్ధి ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని, వారి కాళ్ళ పై వారు నిలబడేలా సొంత వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా కు చెందిన వై.యస్.ఆర్ ఇ బి సి నేస్తం లబ్ధికి సంబంధించిన మెగా చెక్కును మహిళా లబ్దిదారులకు అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెత్తందారీ వ్యవస్థ అంగీకరించలేం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గం లో పెత్తందారీ వ్యవస్థను ప్రోత్సహించలేనని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అన్నారు.బుధవారం మండలంలోని నంబాల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కొందరు తనపై అనవసరంగా ఉద్దేశ్యపూర్వకంగా బురద చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కొంతకాలంగా నియోజక వర్గంలో పెనుమూరు మండలం కు చెందిన ప్రభుత్వ ఎన్నారై సలహాదారు,మాజీ ఎంపీ జ్ఞానేంద్ర రెడ్డి వర్గానికి,డిప్యూటీ సీఎం నారాయణ స్వామి వర్గానికి మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం విదితమే.ఈ క్రమంలో ఈరోజు జ్ఞానేంద్ర రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నారాయణ స్వామి తన వర్గీయిలను కలుపుకుని పోలేదని చెప్పారు.దీనిపై స్పందించిన డిప్యూటీ సిఎం నియోజకవర్గం లో పేదల కోసం మే పనిచేస్తున్నానని పెత్తందారి వ్యవస్థ కు నేను పనిచెయ్యలేనని అన్నారు.అయినా గతంలో ఉన్న కుతూహలమ్మ, ప్రస్తుతం తనను దళితులమని చిన్న చూపు చూస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుల మత భేదాలు లేకుండా నాతో కలసి నడిచేవారితో సమాన న్యాయంతో పనిచేస్తున్నాను.పెనుమూరు లో కోట్ల రూపాయల పనులు,పదవులు జ్ఞానేంద్ర రెడ్డి చెప్పిన వారికే కేటాయించమన్నారు.అయినా తన మీద అభాండాలు వేస్తూ మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.ఇక్కడ పరిస్థితులు అన్ని అధిష్టానం గమనిస్తూనే ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు సుకుమార్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి హేమసుందర్ రెడ్డి,నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి చేపట్టే ఆందోళన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- చిత్తూరు: కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఈనెల 14 తేదీ నుంచి 30వ తారీకు జరుపు మోడీ దింపాలి భారతదేశాన్ని కాపాడుకోలి అన్న నినాదంతో చేపట్టనున్న ఆందోళన విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్రఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. చిత్తూరు జిల్లా ఏఐటీసీ అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం స్థానిక ఎస్టియు కార్యాలయం నందు జిల్లా నాయకులు దాస చంద్ర గారి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐటిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తూరు జిల్లా ఇన్చార్జి నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం జీతాల కోసం హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ జీతాల పెంచడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం ఇస్తుంది. ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదు.సంక్షేమ పథకాలు పేరుతో మహిళలకు అందిస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫ్లమవుతుంది. గతంలో వేసిన ఓట్లు సందర్భంగా వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత స్కీం కార్మికులను నిర్లక్ష్మహిస్తున్నది. కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పారు. బుద్ధి చెప్తామని అన్నారు. ఈరోజు కేంద్రంలో అధికారానికి వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలు ప్రాణాలు పోగొట్టుకుని పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీసుకొస్తున్న చట్టాలను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుంది. ఆయన కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. ఈనెల 14 నుంచి 30వ తారీఖు వరకు జరుగు మోడీ హటావో భారత్ బచావో అనే పిలుపుతో సిపి ఐ సిపిఎం కలిసి ఉమ్మడి ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో మన చిత్తూరు జిల్లా ఎఐటిసి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.సిపిఐ పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు, దేశవ్యాప్తంగా జరుగు దళిత మైనార్టీలపై జరుగు దాడులను వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు పోరాటం చేస్తున్నప్పటికీ ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలను ముందుకు తీసుకొచ్చి హిందూ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14 నుంచి 30 వరకు జరుగు ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా రు. జిల్లాలో ఉన్న కార్మిక వర్గం అంతా పాల్గొనాలని ఉమ్మడిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, అంగన్వాడి రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రేమ, ఏఐటీయూసీ జిల్లా నాయ కులు దాసరి చంద్ర,సత్యమూర్తి, వెంకటేష్, స్వచ్ఛభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శియన్. శ్రీరాములు ,రమాదేవి జయ కుమారి, కృష్ణ, చెంచు రామయ్య, వాణి ,ఝాన్సీ మంజుల ,వనితా కార్మిక వర్గం పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే జగనన్న లక్ష్యం

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర- వెదురుకుప్పం :గ్రామాల అభివృద్ధిపరచడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు.బుధవారం జక్కదొన గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అమలుపరుస్తున్న నవరత్నాల్లో భాగంగా ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ముతాలం, ఎగువ కన్యకాపురం,దిగువ కన్యకాపురం,నంబాలపల్లి, గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో కన్యకాపురం గ్రామానికి రోడ్డు సమస్య ఉందని ఆయన దృష్టికి తెచ్చారు. రోడ్డు నిర్మాణానికి కొంత ఫారెస్ట్ క్లియరెన్స్ కావాల్సి ఉండడంతో ఆలస్యమైందన్నారు.రాబోవు ఎన్నికలకు ముందు పక్కా రోడ్డు నిర్మాణం చేసి గ్రామానికి వస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో సిసి రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి సమస్యలు, సత్వరమే పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సుకుమార్, ఎంపీపీ నాగరాణి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడిరెడ్డి నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రావు, తాసిల్దార్ పుల్లారెడ్డి ,హౌసింగ్ డిఈ వెంకటేశ్వర్లు ,ఎస్సై లోకేష్, అసిస్టెంట్ ఇంజనీర్ రామాంజనేయులు, ఏపీవో ఇందు, ఏపీఎం కవిత పాల్గొన్నారు.

మహిళా హత్య కేసులో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర- చిత్తూరు: శేషాచలపురం గ్రామ సమీపంలో ఇటీవల హత్యకు గురైన మహిళ కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు చిత్తూరు తాలూకా సిఐ గంగిరెడ్డి తెలిపారు. శేషాచలపుల గ్రామానికి చెందిన కస్తూరి అనే మహిళ భర్త నాలుగు సంవత్సరాలు క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా శ్రీరాములు అనే వ్యక్తి తో కస్తూరి సహజీవనం చేస్తూ మేకల మేపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో కస్తూరి పై అనుమానం పెంచుకున్న శ్రీరాములు గత సోమవారం రాత్రి కస్తూరిని గ్రామ సమీపంలోని మామిడి తోటకు తీసుకెళ్లి కత్తితో నరికి హత్య చేసి పారిపోయాడు. ఈ హత్య కేసులో నిందితుడైన శ్రీరాములను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కుపంపినట్లు చిత్తూరు తాలూకు సీఐ తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో గణనాథుని గర్భాలయ ఫోటోలు

విశాలాంధ్ర -కాణిపాకం: గతంలో ఎన్నడు లేని విధంగా అవినీతి అక్రమాలు ఆలయ అధికారుల ఏకపక్ష నిర్ణయాలు వంటి వాటి వల్ల ప్రతిరోజు ఓ వివాదం అవినీతి అక్రమాలు కాణిపాకం దేవస్థానంలో బయటపడుతున్నాయి .దీంతో ఆలయ ప్రతిష్ట మసకబారుతుండగా భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. తాజాగా ఆలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా స్వామివారి గర్భాలయ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు సమేతంగా గత రెండు రోజుల క్రితం కుటుంబ సమేతంగా స్వామి వారి దర్శనానికి వచ్చి మంత్రాలయం నుండి దర్శనం చేసుకుంటుండగా అతని అనుచరుడు స్వామి వారి గర్భాలయ ఫోటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. ఈ విషయం మంగళవారం రాత్రి నుంచి సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తున్నాయి. ఆలయంలో రాజగోపురం నుంచి అర్ధమండపం వరకు సెక్యూరిటీ సిబ్బంది ఆలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న గర్భాలయం ఫోటో తీస్తుంటే అందరూ ఏం చేస్తున్నట్లు ? ఈ వైఫల్యం ఎక్కడిది ?సెక్యూరిటీ సిబ్బందిదా ? ఆలయ అధికారుల దా? సిబ్బంది దా? అర్చకులు దా అనేది అర్థం కావడం లేదు . గత ఆరు నెలల కాలంలో దేవస్థానం ప్రధాన ఆలయం అనుబంధాలయాల్లో పని చేసే నలుగురు అర్చకులు ఒక టెంపుల్ ఇన్స్పెక్టర్ 6 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వేర్వేరు కారణాలతో సస్పెన్షన్ కు గురయ్యారు. అలాగే పలువురిపై పోలీస్ కేసులు సైతం నమోదయ్యాయి. ఈ విధంగా ప్రశాంతతకు ఆధ్యాత్మికతకు నిలయంగా ఉన్న కాణిపాకం ఆలయం వరుస వివాదాలకు వేదికగా మారింది. దీంతో భక్తులు మనోభావాలు దెబ్బతింటున్నాయి. రోజుకో వివాదం దేవస్థానంలో రేగుతుండడంతో ఆలయ అర్చకులు సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ వరుస వివాదాలు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు సైతం తలనొప్పిగా తయారైంది. ఈ వరుస వివాదాలు ఎంతవరకు దారితీస్తాయోనని స్థానికులు ఉభయదారుల సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా దుర్యోధన వధ



విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో జరుగుతున్న మహాభారతం ఉత్సవాలలో భాగంగా బుధవారం దుర్యోధన వద ఘట్టాన్ని వైభవంగా నిర్వహించారు. పాండవులు కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుని వధించి తిరిగి రాజ్యానికి పట్టాభిషేకం జరిగే ఘట్టాన్ని సమగ్రంగా వివరించారు.భాగవతారాణి గీతా వాణి దుర్యోధనుని వధ ఘట్టాన్నిహరికథ రూపంలో కనులకు కట్టినట్లు వివరించారు. దుర్యోధనుని వధ ఘట్టాన్ని పెద్ద ఎత్తున ప్రజలు తిలకించారు.

98 డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర -చిత్తూరు: 1998 డిఎస్సి అభ్యర్థులకు బుధవారం చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో విజయేంద్ర రావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. 1998 డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం ఆదేశించింది. ఈ క్రమంలో అప్పటి డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ కేటాయించారు. బుధవారం 350 మంది అభ్యర్థులకు కౌన్సిలింగ్ కొనసాగించి అభ్యర్థులు ఎంచుకున్న ప్రాంతాలకు పోస్టింగ్లు ఇస్తూ ఉత్తర్వులు అందజేశారు . జిల్లా వ్యాప్తంగా 1998 డీఎస్సీలో 55 3 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇందులో తొలి రోజు 356 మందికి కౌన్సిలింగ్ నిర్వహించగా మిగిలిన వారికి గురువారం నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వెంటనే తమకు కేటాయించిన పాఠశాలలో జాయిన్ కావాలని డీఈవో అందించారు.

జగనన్న పౌష్టికాహారం కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని 31 వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రంలో వార్డులో ఉన్న గర్భవతులు బాలింతలకు జగనన్న ఆహార కిట్లు పట్టి కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిలర్ ఆదిలక్ష్మి శ్రీనివాస్ పాల్గొని జగనన్న ఆహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆదిలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డలు ఆరోగ్యంగా దృఢంగా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ జగనన్న ఆహార కిట్లను గర్భవతులకు బాలింతలకు పంపిణీ చేస్తున్నామన్నారు వీరు జగనన్న ఇస్తున్న పౌష్టిక ఆహారాన్ని సక్రమమైన పద్ధతిలో వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరడం జరిగింది మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలియజేశారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు బుధవారం రోజున సిఐ మధుసూదన్ రెడ్డి హత్య కేసు పై మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు మండలం అగస్తీశ్వర స్వామి కొండ వద్ద అపస్మారక స్థితిలో సూరి అనే యువకుడు పడి ఉండడం చూసి స్థానికులు మాకు సమాచారం ఇవ్వడం జరిగిందని సంఘటన స్థలానికి మేము చేరుకొని పరిశీలించి వారి కుటుంబాల సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగింది అన్నారు కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ సూరి మృతి చెందగా వారి తల్లి కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తు మేరకు మైనర్ బాలుడి భార్యను సూరి లైంగికంగా వేధిస్తున్నాడని అనుమానంతో మైనర్ బాలుడు సూరితో కలిసి మద్యం సేవించి సూరి మత్తులో ఉండగా మైనర్ బాలుడు పెద్ద బండరాయితో ఒక్కసారిగా సూరి తలకాయ వేయడంతో అపస్మార్క స్థితిలో సూరి ఉండి చనిపోవడం జరిగిందని విచారణలో తేలడం జరిగిందన్నారు. మైనరు బాలుని జ్యూడీషియల్ కష్టడికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గంగవరం :ఎమ్మెల్యే వెంకటగౌడ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, చంద్రప్ప, చలపతి రెడ్డి, గిరిరాజా రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వెంకటేగౌడ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు :పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ37వ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ కనివిని ఎరుగని రీతిలో అట్టహాసంగా జరగాయి.వీకోట మండలంలోని వైఎస్సార్ కూడలి వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడ ఏర్పాటు చేసినభారీ కేక్ ను కట్ చేసి అక్కడ నుండి లాంగ్ బజార్ మీదుగా జరిగిన ర్యాలీ లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిఅక్కడ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ పాల్గొనడం జరిగింది.స్థానిక నాయకులు విన్నూత రీతిలోని భారీ గజమాలతో ఎమ్మెల్యే గారిని సత్కరించడం జరిగిందన్నారు.అనంతరం బైరెడ్డిపల్లి మండలంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వెంకటేగౌడ గారి జన్మదిన సందర్భంగా పలమనేరు మున్సిపాలిటీకి చెందిన వైసీపీ కార్యకర్త రాజేష్19వ వార్డు మైనార్టీలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక సీ ఎస్ ఐ చర్చిలో స్థానికులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.అనంతరంపలమనేరు రూరల్ మున్సిపాలిటీకి సంబంధించిన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తల నడుమ స్థానిక టవర్ క్లాక్ వద్ద కేక్ కట్ చేసి పేద ప్రజలకు అన్నదాన అన్నదానం చేశారు.అనంతరంగంగవరం మండల పార్టీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరంపెద్దపంజాణి మండల తాసిల్దార్ కార్యాలయంలో పక్కన ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యం: ఎంపీడీవో

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలో సర్వే వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో కే సురేష్ బాబు తెలియజేశారు దీనిలో భాగంగా 0.5 సంవత్సరాల పిల్లల్లో గర్భిణీ స్త్రీలు సర్వేను త్వరగా పూర్తి చేయుటకు వారికి కావలసిన ఆధార్ కార్డులు జనన ధ్రువపత్రాలు త్వరితగతిన స్వీకరించాలని ఎస్డీజి సర్వే పూర్తిగా వివరాలు తెలుసుకోవాలని సురేష్ బాబు తెలియజేశారు. మండలంలో పంచాయతీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ మరియు ఏఎన్ఎంలు మరియు మహిళా పోలీసులు మండలంలో ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆధార్ కార్డ్ మరియు జనన ధ్రువ పత్రాలు కచ్చితంగా ఉండాలని జనన ధ్రువపత్రాలు జన్మించిన హాస్పిటల్లో ధ్రువీకరణ పత్రం వస్తుందని గర్భిణీ స్త్రీలు ముందుగా తెలియజేయాలి. వారు పట్టించుకోకపోతే మీరు యాక్టివ్ గా ఉండి వారికి తెలియజేసే విధంగా ఉండాలని సురేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ , ఏపీ ఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్ పాల్గొనడం జరిగింది.

వాస్తవాలను తెలియజేయాలి తప్ప వక్రీకరించడం తగదు

విశాలాంధ్ర- సత్యవేడు: పేద ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సంబంధించి నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వాస్తవాలను తెలియజేయాలి తప్ప వక్రీకరించడం తగదని సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన సత్యవేడు పట్టణంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంపై ఓ ఛానల్లో ప్రసారమైన సత్యదూరమైన అంశాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన వైఎస్ఆర్సిపి మండల నాయకుడు చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఖండించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేడు పట్టణంలోని బీసీ కాలనీ,విడోస్ కాలనీ,ఎస్టి కాలనీ,ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం జరిగిన గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం విజయవంతమైందన్నారు.ఇందులో భాగంగానే ఎమ్మెల్యే ఆదిమూలం పక్షవాతం గురై మంచం పట్టిన సుబ్రహ్మణ్యం కలవడం జరిగింది అన్నారు.ఈ నేపథ్యంలో సంక్షేమ పథకాల సంబంధించి కరపత్రం తీసుకున్న సుబ్రమణ్యం అనారోగ్య కారణంగా కింద పడేయడాన్ని ఓ పాత్రికేయులు దీన్ని చిత్రీకరించి ఛానల్లో తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు.పైగా మంచం పట్టిన సుబ్రహ్మణ్యం నాటి నుంచి నేటి వరకు వైయస్సార్ అభిమానిగా పేర్కొన్నారు.పైగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బీసీ కాలనీలో జరిగిందే తప్ప,జగన్ అనే మా భవిష్యత్తు కార్యక్రమం కాదన్నారు.దీంతోపాటు కార్యక్రమానికి వైఎస్ ఆర్పీ నాయకులు కొందరు కార్యక్రమానికి రాకపోవడం అది వారి వ్యక్తిగత విషయమని,తరచూ ఇలాంటివి జరిగితే పార్టీపరంగా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.పార్టీ పరంగా ఇది అంతర్గత వ్యవహారమ న్నారు. అంతే తప్ప పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉండొచ్చు కానీ,దీన్ని వర్గ విభేదాలు అంటూ చానల్లో ప్రచారం చేయడం సబబు కాదు అన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.అదే సమయంలో వార్తలను వక్రీకరించి ఉన్నది లేనట్టు,లేనిది ఉన్నట్టు చూపడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. ఇకనైనా బాధ్యతగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి తప్ప,వక్రీకరించి ప్రసారం చేయడం సరైనది కాదన్నారు.ఈ సమా వేశంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వంశీకృష్ణారెడ్డి,ఎంపీ రవి వైయస్ఆర్సీపీ నేతలు చిన్నప్ప,పునీత్ కుమార్,సెంథిల్ కుమార్,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్వియు ఉమెన్స్ హాస్టల్ స్టే వార్డెన్ గౌతమిని

విధుల నుండి తక్షణమే తొలగించాలి

- ఏఐటీయుసి నగర అధ్యక్షులు కే వై రాజా డిమాండ్



విశాలాంధ్ర-తిరుపతి: ఎస్ వి యూనివర్సిటీ ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ఆఫీస్ వద్ద ధర్నా చేయాలని ఏఐటియుసి నిర్ణయించడం జరిగింది.కానీ ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ ఆదేశాల ప్రకారం వార్డెన్ గారికి వినతి పత్రం ఇచ్చి, గౌతమి ఆగడాలను అరికట్టాలని మాట్లాడడం జరిగింది.అయితే తోటి ఎంప్లాయిస్ ని, విద్యార్థులను హాస్టల్ కు వచ్చినప్పుడల్లా విద్యార్థులను, ఎంప్లాయిలను సూటు, పోటి మాటలతో వేధించడం, వల్లగారిగా మాట్లాడడం, అనేక ఇబ్బందులకు, మానసికంగా వారి మనోభావాలు, దెబ్బ తినే విధంగా నిరంతరం ప్రక్రియ జరుగుతూ ఉన్నది. అనేకసార్లు ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ కి విన్నవించినప్పటికీ చర్యలు తీసుకోకపోగా ఈరోజు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరుగుతుందని, తెలుసుకున్న ఉమెన్స్ హాస్టల్ మేడం పిలిపించి తక్షణమే చర్యలు తీసుకుంటామని, రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలియజేయడంతో అక్కడ ఉన్న విద్యార్థులు ,తోటి ఉద్యోగస్తులు, ఆమె చేసిన ప్రవర్తనల పైన రాతపూర్వకంగా రాసి సంతకాలు చేసి ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ కి అందజేయడం జరిగింది.దీని పట్ల తక్షణమే చర్యలు తీసుకొని గౌతమి ని హాస్టల్కు కాకుండా వేరే ఇతర డిపార్ట్మెంట్లకు మార్చాలని మూకుమ్మడిగా తెలియజేయడం జరిగింది.మార్చలేని ఎడల ట్రేడ్ యూనియన్ గా విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, కలుపుకొని పెద్ద ఎత్తున యూనివర్సిటీ వద్ద నిరసన చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు కేవైరాజా హాస్టల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రాజశేఖర్, మనీ, సుధా టిఎన్ఎస్ఎఫ్ ఆర్కే నాయుడు, నాగేంద్ర, భాస్కర్, శ్రీరాములు, చంద్ర ఎం.ఎంజె.ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు పి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం తగదు

- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య

విశాలాంధ్ర-తిరుపతి: దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులను నిరసిస్తూ సిపిఐ, దళిత హక్కుల పోరాట సమితి చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడం అరెస్టులు చేయడం ప్రజాస్వామిక చర్య అని దళితుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్య ఖండించారు. దాడులను ప్రశ్నిస్తే అరెస్టులా ? వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి దళితుల మీద దాడు లు కొనసాగుతున్నాయని రాష్ట్రంలో సామాజిక న్యాయం పేరుతో పదవులు కేటాయించి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినంత మాత్రాన దళిత మైనారిటీలకు జరిగింది శూన్యం అన్నారు. డాక్టర్ అచ్చన్న హత్య పై సీఎం స్పందించకపోవడం, సుబ్రహ్మణ్యం హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుని హక్కున చేర్చుకోవడం దుర్మార్గమన్నారు. నవరత్నాల పేరుతో దళిత సంక్షేమ పథకాలన్నీ రద్దుచేసి దళితుల మీద దాడులు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తక్షణం స్పందించకపోతే దళిత వర్గాలను చైతన్యం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆటో డ్రైవర్‌కు మందలింపు

విశాలాంధ్ర- చిల్లకూరు: మండల పరిధిలోని తిక్కవరం గ్రామం వద్ద పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించు కొని ప్రయాణిస్తున్న ఆటోను తాహాశీల్దారు అజ్మతుల్లాఖాన్ ఆపి ఆటోడ్రైవర్ ను మందలించారు. నిభందనలను పాటించాలని మరోసారి తాను గమనిస్తే పోలీసులకు చెప్పి అరెస్టు చేయిస్తానని కఠినంగా హెచ్చరించారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరుపతి: యర్రవారిపాళ్యం ఈనెల 14 నుండి సిపిఐ సిపిఎం పాదయాత్రలో జయప్రదం చేయండి బీజేపీ హటావో- భారత్ బచావో అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు నిచ్చారు. బుధవారం సాయంత్రం మూడు గంటలకు గంటలకు యర్రావారిపల్లి మండలం సిపిఐ మండల సమావేశం వెంకటరమణ అధ్యక్షతన జరిగింది అనంతరం ఈనెల 14వ తారీఖున నుండి 30వ తారీకు వరకు ప్రజా సమస్యల పైన జరిగే పాదయాత్ర వాల్ పోస్టర్స్ విడుదల చేశారు ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పి మురళి మాట్లాడుతూ కేంద్రలో పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ దేశాన్ని మనువాద సిద్ధాంతాంలో నడపాలని ఫ్యూడల్ వ్యవస్థ వైపుకి తీసుకుని పోతు దానికి అడ్డుగా ఉన్న రాజ్యాంగ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసి పార్లమెంట్‌కు సహితం జవాబు దారీ తనం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయడం వ్యతిరే కించిన వారిని వివిధ వర్గాల పై రాజ్యాంగ సంస్థలు ను ప్రయోగించి అనిచివేడ. తన అనుయాయులకు అందలాలు ఎక్కించడం ఆదాని అవినీతిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయ దానికి బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తుంది అని ప్రశ్నించే వారిని.అవితి వ్యక్తులను ఆక్షేపించారు అని చటంలో వెతికి శిక్ష లు వేయిండం అప్రజాస్వామ్య గా పార్లమెంటు సభ్యత్వం తొలగించడం లాటి చర్యలను దేగా ప్రభాకర్ తీవ్ర ంగా దుయ్యబట్టారు.దేశంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి అధికారం వచ్చిన నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయి నాయని వంట గ్యాస్ ధరలు తో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు రైల్వే ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెరిగిపో తున్నాయి అలాగే నాలుగు సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలపైన దాడులు మహిళలు పైన అత్యాచారాలు జరుగుతున్నాయి కనుక ఇటు వంటి విధానాలు ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఉభయ కమ్యూనిష్టు పార్టీ ఈ నెల 14 అంబేద్కర్ జయంతి నాడు బీజేపీ హటావో భారత్ బచ్చావో నినాదంతో స్థానిక ప్రజా సమస్యలు జోడించి ప్రచారం ఆందోళన కార్యక్రమం ప్రారంభించి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడి ఆశ మిడ్ డే మిల్స్ ప్రభుత్వ పాతశాలలో స్వీప ర్స్ స్కీం వర్కర్స్ కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రవారిపల్లి మండలం కార్యదర్శి వెంకటరమణ కార్యదర్శి మాట్లాడుతూ సిపిఐ సిపియం పార్టీ లు ఒకటి రెండు రోజు ల్లో కూర్చుని జిల్లా ఫోగ్రామ్ పై చర్చించి కార్యాచరణ ను రూపొందించి పార్టీ కి ప్రజలకు తెలియజేస్తామని వివరించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ నాగరాజమ్మ జి మనోహర్ సుభాషిని వెంకటేశ్వర్ బుజ్జయ్య గంగయ్య చిన్నమ్మ రెడ్డి రాణి తదితరులు పాల్గొన్నారు.

మధు గారూ...! మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సెల్ఫీ సవాళ్లు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బియ్యపు మధుసూదనరెడ్డి శాసనసభ్యులు అయ్యాక ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలంటూ తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సెల్ఫీ సవాళ్లు విసిరారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ఇలగనూరు పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఇలగనూరు వాసులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు గురించి ఏకరువు పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నప్పటికీ తమ గ్రామంలో ఎక్కడా కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. ఇలగనూరు పంచాయతీ పరిధిలో నిర్మించిన సిమెంటు రోడ్లు, పక్కా గృహాలు, వాటర్ ట్యాంకు, తాగునీటి కొళాయిలు, విద్యుత్ అన్నీ కూడా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఏర్పాటు చేసినవేనని పలువురు తెలిపారు. ఇలగనూరు సిమెంటు రోడ్లు, పక్కా గృహాలు తదితర ప్రాంతాల్లో నిలబడి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సెల్ఫీ తీసి సవాల్ విసిరారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఇలగనూరులో ఈ అభివృద్ధి పనులు చేశారని... మీరు శాసనసభ్యులు అయ్యాక ఈ గ్రామంలో ఏమి అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని బియ్యపు మధుసూదనరెడ్డిని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిలదీశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా తన తండ్రి చేసిన శాశ్వత అభివృద్ధి పనులు కనపడతాయని... వైసీపీ వారు చేసిన అభివృద్ధి పనులు ఒక్కటీ కానరావన్నారు. ఇలగననూరులో గ్రాయ వలంటీరుగా విధులు నిర్వర్తించే ఓ యువకుడు మరణించి ఏడాది దాటినా వారి కుటుంబాన్ని ఎందుకు ఆదుకోలేదని ఆయన ప్రశ్నించారు. వలంటీరు కుటుంబ సభ్యులు ఎంతో కాలంగా వైసీపీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎమ్మెల్యే బియ్యపు మధు స్పందించక పోవడం బాధాకరమన్నారు. కాగా చనిపోయిన వలంటీరు కుటుంబ సభ్యుల్లో ఒకరికి వలంటీరు ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంటున్నప్పటికీ ఎమ్మెల్యే కరుణించలేదని మృతుని తల్లి వాపోయారు. తమ గ్రామానికి వచ్చినపుడు ఎమ్మెల్యే బియ్యపు మధుకు పూల హారం వేయలేదనే కారణంతో ఇలా చేశారని బాధితురాలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వద్ద వాపోయారు. టీడీపీ అధికారంలోకి వస్తే వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక నాలుగేళ్ల నుంచి ఇలగనూరులో సచివాలయం భవనానికి గోడలు కూడా కట్టలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలను కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ పాల సొసైటీ చైర్మన్ మునిరాజా నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, మాజీ పీఏసీయస్ చైర్మన్ రవీంద్రనాథరెడ్డి, మాజీ సర్పంచ్ మధు నాయుడు, మాజీ జడ్పీటీసీ సుబ్బరామయ్య, సుశేఖర్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, మునిరత్నం, రాము, సుబ్రహ్మణ్యం, మణి, రాజగోపాల్, శివ, వెంకటరత్నం, కృష్ణయాదవ్, బాలాజీరెడ్డి, వెంకటసుబ్బయ్య, భాస్కరయ్య, లెక్కల మురళీనాయుడు, పవన్, వజ్రం కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జి వారిరొయ్యలు చాపలు వంటకాలపైముగిసిన శిక్షణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ హెచ్ జి ఫిషరీస్ డిపార్ట్మెంట్ మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా చాపలు మరియు రొయ్యల వివిధ రకాలైన వంటకాలు తయారుచేసి మార్కెట్ ఎలా చేసుకోవచ్చు అనే అంశంపై 60 మంది మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని గత మూడు రోజుల నుంచి నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ రవికుమార్ ,ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ చేపలు మరియు రొయ్యలు వంటకాలపై శిక్షణ పొందిన మహిళలు మంచి ఉపాధి లభిస్తుందని ఈ శిక్షణ ద్వారా జీవనోపాధి కూడా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరపున సబ్సిడీ అందజేయాలని ఎంపీపీ అనిల్ రెడ్డి మత్స్యశాఖ అధికారులను కోరారు. శిక్షణ పొందిన మహిళల్లో చేపలు మరియు రొయ్యల వంటకాలను అందరికీ రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్ ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి మత్స్యశాఖ అధికారి జె.డి. చాంద్ బాషా ,శరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన వెంకటగిరి-మన కురుగొండ్

విశాలాంధ్ర - వెంకటగిరి: బుధవారం వెంకటగిరి పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, ఐటీడీపీ కోఆర్డినేటర్లకు పార్టీ ఆదేశించిన కార్యక్రమముల గురించి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డితో కలసి దిశానిర్దేశం చేసిన వెంకటగిరి మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో వీరితో పాటు వెంకటగిరి పట్టణ, రూరల్, రాపూరు, కలువాయి, బాలాయపల్లి, సైదాపురం మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, ఐటీడీపీ మండల కో ఆర్డినేటర్లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూముల రీసర్వే హద్దు రాళ్ల అమరిక

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని గ్రామాల్లో రీసర్వే జరుగుతున్న భూముల కు సంబంధించి హద్దు రాళ్ల అమరిక ను తహాశీల్దార్ అజ్మతుల్లాఖాన్ బుధవారం పరిశీలించారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని సర్వయర్లకు సూచించారు.

బ్రాహ్మణపట్టు పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామ పంచాయతీ లో మా నమ్మకం నువ్వే జగన్ - జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి. యోగానంద రెడ్డి, బ్రాహ్మణపట్టు మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హేమాద్రి రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల మద్దతు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, బ్రాహ్మణపట్టు మాజీ ఎంపీటీసీ వేణు, వైసీపీ నాయకులు దొరస్వామి యాదవ్,రామ్మూర్తి యాదవ్,శివారెడ్డి,సిద్ధారెడ్డి , కుమార్ రెడ్డి, వలంటీర్లు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి పాలనకు ఆకర్షితులైతున్న నాయకులు

విశాలాంధ్ర- వాకాడు:మండల కేంద్రంలోని బిజెపి పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి మోడీ గారు ఎన్నో సంక్షేమ ఫలాలను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులవుతున్న పెద్ద నాయకులు ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో చేరడం హర్షనీయమని ఆయన అన్నారు అదేవిధంగా ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం పథకం అదేవిధంగా పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం పథకాలు అదేవిధంగా రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇటీవల వాకాదు మండలానికి 314 పక్క గృహాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కళ్యాణ్ గరీబ్ పెన్షన్ అదేవిధంగా ఇప్పుడు తల్లి గాని తండ్రి గాని ఇద్దరిలో ఏ ఒక్కరు లేకపోయినా ఆడబిడ్డకు 18 సంవత్సరాల లోపు ఉన్న వారికి నెలకు 4000 రూపాయలు ఉచితంగా ఇచ్చే విధంగా అంగనవాడి అధికారుల ద్వారా వచ్చే విధంగా పథకాన్ని కూడా రూపొందించారు అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది ఈ విధంగా పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను అందుకుంటున్న పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.

చేడిమాల సచివాలయంలో తాహాశీల్దారు

విశాలాంధ్ర-చిల్లకూరు: చేడిమాల గ్రామ సచివాలయాన్ని తాహాశీ ల్దారు అజ్మతుల్లాఖాన్ బుధవారం అకస్మిక తనిఖీ చేసారు. సచివాల యం ఉద్యోగులు , గ్రామ వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

గుండెల్లో దడ మొదలైంది

వాళ్ల దగ్గర డబ్బులు ఉన్నాయి... నా దగ్గర ప్రజలు ఉన్నారు....

అభివృద్ధి అంటే కానుకలు కాదు: పులివర్తి నాని

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం, ఉమ్మడి మంగళం పంచాయితీలో బుధవారం చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జ్, చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు "పులివర్తి నాని" మీ "ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " కార్యక్రమం చేపట్టారు. శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు, పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటపతినగర్‌లో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి ప్రజలకు ఆయన వివరించారు. గుండెల్లో దడ మొదలైంది...తొలి రోజే అధికార పార్టీ గుండెల్లో దడ మొదలైందని,కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి అధికారులను రంగంలోకి దించారు. పంచాయితీ సిబ్బంది చేత ఫ్లెక్సీలు,బ్యానర్లు తొలగించారు.ఏమి చేసినా కార్యక్రమాన్ని అడ్డుకోలేరు. ప్రజల గుండెల్లో చంద్రబాబు,సైకిల్ గుర్తులు మాత్రమే ఉన్నాయని ఆయన చెప్పారు.మంగళం అభివృద్ధి శూన్యం...ఉమ్మడి మంగళం పంచాయితీని 4పంచాయితీలుగా విభజించారని, వైసీపీ నాయకులు,కార్యకర్తలకు ఉద్యోగాలు దొరికాయి.పంచాయితీలో ఒక్క ఇళ్లు నిర్మించాలన్నా ప్రత్యేక ధరలు నిర్ణయిస్తారు.బిల్లులు ఇవ్వరు. సెక్రటరీ కూడా సహకరిస్తున్నారు. గ్రావెల్ తవ్వి అమ్ముకుంటున్నారు. తాగునీటి,మురికి కాలువల సమస్యకు పరిష్కారం లేదు.ఇళ్లు ఇస్తా మని చెప్పి అధికార పార్టీ నాయకులు పంచుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు.అధి కారులు పట్టించుకోవడం లేదు.మంగళం పంచాయితీలో అభివృద్ధి శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు.అభివృద్ధి అంటే కానుకలు కాదు...అవకాశం ఉన్నా అభివృద్ధి చేయడం చేతకాక.. చీరలు, జాకెట్లు, స్వీట్స్ వంటీ కానుకలతో నెట్టుకువస్తున్నారని,నాయకులు, కార్యకర్తలే నా కుటుం బం...రాజ కీయ పదవులకు నా కుటుంబం దూరం.. ప్రతి కార్యకర్త ను నాయకుడిలా చూస్తా... ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి పదవులు కట్టబెట్టితే అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని ఈ నాలుగు సంవత్సరాలలో అభి,వృద్ధి జరగలేదు.తుడా నిధులతో ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు.వారి కాంట్రాక్టర్లు కడుపు నింపుతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు.కోటపై పసుపు జెండా రెపరెప లాడాలి..చంద్రగిరి కోటపై 2024 లో పసుపు జెండా రెపరెపలాడాలి. శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి రామరాజ్యం తీసుకు రావాలి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేసేందుకు "మీ ఇంటి వద్దకు మీపులివర్తి నాని" కార్యక్రమం చేపట్టాను. ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. ఏ ఇంటి గడప తొక్కినాచేద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పులివర్తి నాని అన్నారు.

ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం : సిపిఐ, సిపిఎం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డదని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న మోడీ నియంతృత్వ పోకడల ద్వారా దేశంలో ప్రజలకు రక్షణ కరువైందని వామపక్షాల నాయకులు అభిప్రాయపడ్డారు బుధవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఏప్రిల్ 14 నుండి 30వ తారీకు వరకు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార భేరి పాదయాత్రల గోడపత్రికలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ అమిత్షాల నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నదని మరోవైపు అదానీ అంబానీ లాంటి అతిసంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నదని ప్రశ్నించే వారిని నిరంకుశంగా అణచివేస్తున్నదని దుయ్యబట్టారు . దేశ ప్రజల ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పనులతో నిర్మించిన ప్రభుత్వం యొక్క పరిశ్రమలని ఓడరేవులని అందరినీ మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్లకు ధారా దత్తం చేస్తున్న మోడీ నిరంకుశ వైఖరిని ఎండగడుతూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి, సిపీఎం నాయకులు సాంబశివయ్య, సుధాకర్, వేణు, సిపిఐ నాయకులు తొండ రమణయ్య, బాలు, కాసిం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తరలింపును అనుమతించే ప్రసక్తే లేదు

- సత్యవేడు నూతన తహసిల్దార్ శ్రీదేవి స్పష్టం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా గ్రావెల్ అక్రమ తరలింపును అనుమతించే ప్రసక్తే లేదని స్థానిక నూతన తహసిల్దార్ శ్రీదేవి స్పష్టం చేశారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో సత్యవేడు తహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భ ంగా మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తరచూ రాత్రి వేళల్లో గ్రావెల్ అక్రమ తరలింపు జరుగుతున్నట్టు సమాచారం ఉందన్నారు. అయితే ఇకపై అనుమతులు లేకుండా పిడికెడు మట్టి ఎక్కడైనా తరలిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.స్థానిక అవసరాలకు కూడా గ్రావెల్ తరలింపుపై సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి అన్నారు .నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ తరలింపుకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడానికి వేడుకాడది లేదన్నారు.అలాగే తగిన అనుమతి అనుమతులతో గ్రావెల్ను ట్రిప్పల ద్వారా తరలిస్తున్న క్వారీ యజమానులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే మండలంలో భూకబ్జాలను సహించేది లేదన్నారు.ఎక్కడబడితే అక్కడ ప్రభుత్వ భూములను, కాలవ పోరంబోకు భూములను ఆక్రమించుకుంటే కబ్జారాయల భరతం పడడం ఖాయమన్నారు. ఇప్పటికే చెన్నేరి గ్రామం వద్ద కాలువ పోరంబోకు భూములను ఆక్రమించుకుని లేఅవుట్లు వేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని,దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.కాగా నూతనంగా బాధ్యత స్వీకరించిన తహసిల్దార్ శ్రీదేవి శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం బుచ్చినాయుడు కండ్రిగ మండల తాసిల్దార్ బదిలీపై వెళ్లారు.

శ్రీ రామ కళాశాలలో ఘనంగా తరంగ్ ఉత్సవాలు

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీ రామ ఇంజినీరింగ్ కళాశాలలో తరంగ్ ఉత్సవాలను కళాశాల డైరెక్టర్ మన్నెం. అరవిందు కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి - కరకంబాడీ రహదారి శ్రీ రామ ఇంజనీరింగ్ కాలేజ్ లో తరంగ్ - 2023 కళాశాల వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్స వంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జవ హర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్. రంగ జనార్దన విచ్చేసారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర కళాశాల 2022-23 విద్యా సంవత్సరం లో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సాధించిన విజయాలు మరియు అందుకున్న అవార్డ్స్ గురించి తెలియచేసారు.ముఖ్య అతిధి ప్రొఫెసర్. రంగ జనార్ధన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు విద్య తో పాటు వివిధ విషయాల మీద అవగాహన పెంచుకోవాలి అని తెలియచేసారు. అనంతరం విశిష్ట అతిధి గా హాజరైన రాయలసీమ విద్య సంస్థల డైరెక్టర్ మన్నెం. వెంకటరామిరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు ఏ విషయంలోనూ అసంతృప్తి చెందకూడదు అని వాళ్ళ చుట్టూ వున్న వనరులను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని తెలియచేసారు. కళాశాల డైరెక్టర్ మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా తమ ఆహ్వానం మన్నించి కళాశాల కు విచ్చేసిన ఉపకులపతి కళాశాల యాజమాన్యం , సిబ్బంది మరియు విద్యార్థుల తరుపున ధన్యవా దాలు తెలిపారు. కళాశాల లో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ తో వుంటారు అని ఇంత వరకు రాగింగ్ అనే పదమే కళాశాల లో వినిపించలేదు అని తెలిపారు. కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి మాట్లా దుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని వనరులు కాలేజ్ లో కల్పిస్తున్నాము అని అవి ఉపయోగిం చుకొని విద్యార్థులు వృద్ధి చెందాలి అని తెలియచేసారు.వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతి ప్రదానం చేశారు. తదుపరి సినీ నేపథ్య గాయకులు సూధన్స్ మరియు శృతిక పాల్గొని వారి పాటలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మన్నెం. రామసు బ్బారెడ్డి, కన్వీనర్ డా.బి. త్రివిక్రమ్, విభాగ అధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.